


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం 03 జూన్ 2025

పేజీలు 08


# సోషల్ "సిండికేట్" మీడియా...

# మాయలో ఓ ఐఏఎస్..!



**ఆ సో "మీ..నాడు వైసిపి కోవర్ట్‌గా ప్రచారాలు..**

**నేడు ఆ ఐఏఎస్‌కు అంతాతానై ..**

**పొగడ్తల ప్రచారాలతో జిల్లా అభివృద్ధి పాతాళంలోకి**

**రెచ్చిపోతున్న అవినీతి అక్రమాలు ప్రచార మత్తు వదలని అధికారి**

**ఉమ్మడి అనంతపురం కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆయన ఆ జిల్లాలో అత్యున్నతమైన అధికారి. ఆయన మాటే వేదం ఆయన చేసిందే శాసనం. జిల్లాకు వచ్చిన ప్రారంభంలోనే కరువు జిల్లాకు ఏదో చేయాలనుకున్నాడు. తన పాలన ఈ కరువు జిల్లాలో సువర్ణ లిఖితంగా ఉండాలని రేయి పగలు శ్రమించాడు. ఊహించిన విధంగా మొదట్లో అంతే స్థాయిలో ఆ జిల్లాను అభివృద్ధి వైపు అడుగులు వేయించేందుకు ప్రయత్నించాడు. ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది ఆ ఐఏఎస్ ఎవరో..? ఆయన పేరు చెబితే బాధ్యతలు చేపట్టిన ప్రారంభంలోనే అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారులలోను ఒకింత వణుకు పుట్టేదని చెప్పొచ్చు. ముక్కు సూటిగా చెప్పాలంటే ఆ జిల్లా లాంటి ఆ మహా సామ్రాజ్యానికి ఆయన ఒక పులికేసి. అంతటి వ్యక్తిని అంతే స్థాయిలో జిల్లా వాసులు ఆదరిస్తూ ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అభినందిస్తున్నారు. అనంత ప్రజల హృదయాల్లో తన పేరును సార్థకం చేసుకుంటున్న ఆ మంచి నిజాయితీ అధికారిపై కొందరు సోషల్ మీడియా కాదు కాదు మాఫియా... పబ్లిసిటీని పరిచయం చేయించి వారి మాయల బుట్టలో ఆ ఐఏఎస్ అధికారినిని వేసుకున్నామన్న భ్రమలో వారు ఉండడం విశేషం. నాడు ఆ సోషల్ మీడియా వైసిపి కోవర్టుగా ప్రచారాలు.

**నేడు ఆ ఐఏఎస్ ప్రచారాలకు అంతా తానే**

జిల్లాకు ఇంకా ఇంకా ఎంతెంతో మేలు చేయాలని మంచి సదుద్దేశంతో ఆ ఐఏఎస్ సోషల్ మీడియాకు చేరువయ్యాడు. ఆ సోషల్ మీడియా ద్వారానే ప్రజలకు

మిగతా 2లో

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి: కలెక్టర్

**పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి**

**పనిచేయని అధికారులపై చర్యలు తీసుకుంటాం**

**గుత్తి, మేజర్‌న్యూస్:** గ్రామ స్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. పట్టణంలోని ఆర్ఎస్ రోడ్ వసుధ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ డా వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ, డిఆర్ఓ మల్లోల, ఆర్‌డిఓ శ్రీనివాసులు జిల్లా అన్ని శాఖల ఆధికారులు పాల్గొన్నారు. విచ్చేసిన కలెక్టర్ జాయింట్ కలెక్టర్ జిల్లా ఆధికారుల కు గుత్తి తహశీల్దార్ డి.ఓబులేసు స్వాగతం పలికారు. జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్‌లు తిప్పే నాయక్, రామ్మోహన్, మల్లికార్జున, ఆనంద్, అనంతపురం, గుంతకల్ ఆర్డీఓలు

మిగతా 2లో



## పిటిషనర్లు సంతృప్తి పొందేలా ప్రజా ఫిర్యాదులకు

# చట్టపరిధిలో పరిష్కారం చూపండి

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం కార్యక్రమానికి 103 వినతులు**

**అనంతపురం క్రైమ్, మేజర్‌న్యూస్:**

వివిధ సమస్యలు, బాధలతో వచ్చే పిటీషనర్లు సంతృప్తి పొందేలా ప్రజా ఫిర్యాదులకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం కార్యక్రమానికి 103 వినతులు వచ్చాయి. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుంచి ఎస్పీ పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆర్థిక పరమైన సమస్యలు, తదితర విషయాలపై పిటీషన్లు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్.మహబూబ్ బాషా పాల్గొన్నారు.



## ఉన్నది... కాస్త... ఉసూరు మనిపించారు..!

**రెవెన్యూలో రాంగ్ రూట్...?**

**అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు...**

**బుక్కరాయసముద్రం మేజర్‌న్యూస్:** ఓ చిన్న పని చేయడా నికే... ఎన్నో కొర్రీలు పెడుతూ... తిరస్కరించే రెవెన్యూ అధికారులు ఎంచక్కా ఉన్న భూమిని కాస్త ఉసూరు మనిపించేలా రెవెన్యూ అధికారుల రాంగ్‌రూట్ పేరుతో పేదరైతుల పాలిట శాపంగా మారుతోంది. వివరాల్లో కెళితే మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామ పొలానికి సంబంధించి సర్వేనెంబర్ 500-1 లెటర్ నందు సాలమ్మ వీరమ్మ లకు సంబంధించి తలా ఎకరం పొలం ఉంది. వీరు ఈ పొలం పైనే ఆధారపడి జీవిస్తుంటారు. అయితే దేవరింటి దమయంతి పేరుతో ఆన్లైన్లో ప్రత్యక్ష మైంది. సదరు విఆర్‌ఓకి తెలియకుండానే

మిగతా 2లో

## వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు

# చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు

**వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారు**

**ఎలాంటి భయాందోళనలు వద్దు.. సరిపడా సరుకులు చౌక ధాన్యపు డిపోలలో ఉన్నాయి**

**సరుకుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కమాండ్ కంట్రోల్ సెంటర్ కు 8500292992 కాల్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం, మేజర్‌న్యూస్:** రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దనే ఎఫ్‌పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. చౌక దుకాణాలలో సరిపడాసరుకులు అందుబాటులో ఉన్నాయని, కార్డుదారులు భయాందోళన చెందరాదని తెలిపారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన



మిగతా 2లో

## వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్డుదారుల ఇంటి వద్దకే వచ్చి ఎఫ్.పి షాప్ డీలర్లు కేటాయించిన సరుకులు అందజేస్తారన్నారు. ఎఫ్పి షాప్ డీలర్ల వద్ద కార్డుదారుల జాబితా ఉందని, వారి ఇంటి వద్దకు వచ్చి సంప్రదించి, తాము మీ ఇంటి వద్దకే వచ్చి సరుకులను అందజేస్తామని మరోసారి తెలి యజేస్తారన్నారు. రేషన్ సరుకుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కమాండ్ కంట్రోల్ సెంటర్ కు 8500292992 కాల్ చేయాలని సూచించారు.

## ఉన్నది... కాస్త... ఉసూరు మనిపించారు..!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ తతంగమంతా జరిగిందా అని ఆరా తీస్తే ఆ సంబంధిత విఆర్ఓ రిజెక్ట్ చేసినప్పటికీ మళ్లీ టెక్నాలజీని ఉపయోగించి మళ్లీ ఓపెన్ చేస్తూ , సదరు సంబంధిత పొలం దారులు సంతకాలు లేకుండానే చకచక పనికానిచ్చేసారు. కనీసం గ్రామస్థాయి లో విచారించిన పొలం అమ్మినట్లయితే సాగులో ఎందుకు ఉన్నారు వీళ్ళు అనే స్పష్టత కూడా తీసుకోవాలన్న అవగాహన కూడా లేకుండానే పేదల భూములు ఈ విధంగా కొల్లగొడితే ఎలా.... అన్నదానిపై సర్వత్ర విమర్శలు కూడా రెవెన్యూ అధికారులపై బలంగా వినిపిస్తున్నాయి. రెవిన్యూ అధికారుల రాంగ్ రూట్ కారణంగా అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా ఈ వ్యవహారం ఇలాగే సాగితే ప్రతి రైతు ఆన్లైన్లో మనం ఉన్నామా లేదా అన్న విషయాన్ని తరచు పరిశీలించాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

**తహసిల్దార్ ని తప్పుదోవ పట్టించింది ఎవరు...?** ఆ కార్యాలయంలో అన్ని తానే నడిపిస్తున్న అధికారి ఎవరు...? ఆ అధికారి తహసిల్దార్ ని తప్పుదోవ పట్టించిందా...? విలేజ్ రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా ఫైల్ కదుపుతున్నది ఎవరు...? మేం బదిలీ అయితే మాకేం సంబంధం లేదని అనుకుంటున్నారా...? అధికారుల వ్యవహార శైలిలో పలు మార్పులు వస్తే గాని రైతులు ఇబ్బందుల నుండి బయటపడే మార్గమే లేకుండా పోతోంది.

## 4న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం

**కదిరి, మేజర్న్యూస్:** ఈనెల 21 యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొనిరాష్ట్ర వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా అందులో భాగంగానే ఈ నెల నాలుగవ తేదీన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 4 న ఉదయం ఏడు గంటలకు కదిరి పట్టణంలోని తిరువీ ధుల్లో చౌకు, శివాలయం, గొల్లదాని మండపం, హిందూ పురం క్రాస్, తేరుబజార్ చుట్టూ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని టిడిపి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొంటారని, టిడిపి, బిజెపి జనసేన పార్టీల నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పట్టణ వాసులు, పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఐచర్ వాహనం క్లీనర్ మృతి

**పెద్దవడుగూరు, మేజర్న్యూస్:** మండల పరిధిలోని కాశేపల్లి టోల్ ప్లాజా వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఐచర్ వాహనం క్లీనర్ మహమ్మద్(31) మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.



పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయచూరు నుండి అనంతపురం కు పేపర్ బిట్స్ తీసుకొని వచ్చి అన్లోడ్ చేసి తిరిగి రాయచూర్కు వెళుతుండగా కాసేపల్లి టోల్ ప్లాజా దాటగానే నిద్రమత్తులో ఉన్న ఐచర్ వాహనం డ్రైవర్ ఖలీల్ ముందు వెళుతున్న గుర్తుతెలియని వాహనాన్ని ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో రాయచూరు జిల్లా మాన్వి పట్టణానికి చెందిన క్లీనర్ మహమ్మద్ అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన ప్రమాదం గురించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టి, ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రమాదంలో మృతి చెందిన క్లీనర్ మహమ్మద్ మృతదేహాన్ని పోస్టుమార్టం పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులు మృతుడి సోదరుడైన యూనిస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన

### జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్

**అనంతపురం విద్య, మేజర్న్యూస్:** ఆపత్కాలంలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలన్న ఆవేదన రగల్చిన ఆలోచన నుంచి పుట్టిందే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రమాద బీమా కార్యక్రమమని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ అన్నారు. సోమవారం మంగళగిరి ఆర్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకొని పలు ప్రమాదాల్లో మృతి చెందిన 101 మంది కార్య కర్తల కుటుంబాలకు రూ.5.05 కోట్ల ప్రమాద బీమానువారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు నాగబాబు చేతుల మీదుగా అందజేశారు. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం మొరంపల్లి శ్రీనివాసులు, కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం గందోడు వారి పల్లి సిమ్మల నరేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, హిందూపురం నియోజక వర్గం ఇన్చార్జి ఆకుల ఉమేష్, కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్ సమక్షంలో నాగబాబు రూ5లక్షల చొప్పున రెండు కుటుంబాల కు చెక్‌లను అందజేశారు. కుటుంబ సభ్యులనుకోల్పోయి కష్ట కాలంలో ఉన్న కార్య కర్తలకుటుంబాలను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదుకోవడం పట్ల వారు కృతజ్ఞత లు తెలుపుతూ కన్నీటి పర్యంత మయ్యారు.



# సోషల్ "సిండికేట్" మీడియా... మాయలో ఓ ఐఏఎస్..!

▸▸ మొదటి పేజీ తరువాయి

మరింత మేలు చేయాలని భావించాడు. దీన్ని గ్రహించిన కొందరు సోషల్ మీడియా సిండికేట్లు ' స్వామి కార్యం సకార్యం' రెండు పూర్తవ్వాలి అన్నట్లుగా మొదట్లో భావించిన... ఆ సోషల్ మీడియా వ్యవహారం రాను రాను రాజు గుర్రం గాడిద అన్నట్లుగా తయారై వారు చెప్పిన ప్రతిదీ ఆ ఐఏఎస్ చేయాలి అన్నట్లుగా దిశ దశ నిర్దేశకులుగా తయారయ్యారని తెలిసింది. మొదట్లో ఐఏఎస్ సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు కూడా తీసుకున్నారు. అయితే ఆ సోషల్ మీడియా సిండికేటుకు నాయకుడుగా వ్యవహరిస్తున్న ఓ వ్యక్తి గతంలో గత ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీకి విస్తృతంగా సేవలు అందించి వారి ప్రచారాన్ని భుజాల మీదకు ఎత్తుకొని మరీ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. అయితే ఆయన శ్రమ ఫలించకపోవడంతో ఆ ప్రతిపక్షానికి చెందిన ఓ ముఖ్య నాయకుడి సలహా మేరకు సోషల్ మీడియా ముసుగులో ఆ ఐఏఎస్ చెంతకు చేరుకుని ఆయన్నే తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. అనంతపురం ఫుడ్ కమ్యూనిటీ ఎవరిది? అనంతపురం ఫుడ్ కమ్యూనిటీ అనే ఒక పేజీని పరిచయం చేస్తూ ఇన్క్రెడిబుల్ అనంతపురం యాజమానిగా మాకు తెలిసిన వ్యక్తి పేరు శ్రీ వత్స ఆ పేజీ యాజమాని చరనని ఆ ఐఏఎస్ మీటింగ్ లో ఉన్న వారందరికీ పరిచయం చేశాడు. అంతేకాదు అధికారికంగా సంతకాలు చేసిన సీట్లో కూడా అదే రాశాడు. మరి అనంతపురం ఫుడ్ కమ్యూనిటీ పేజీ ఎవరిది శ్రీవత్స ద్ కాదా మరి తన పేజీని మీటింగ్ లో పెట్టి ఎవరో ఓనర్ అని చెప్పడమేంటి అలా చెప్పి ఆమంచి ఐఏఎస్ ను నమ్మించడం వెనుక ఆంతర్యం ఏంటి. ఈ విషయంపై కాసింత విచారణ జరిగిన వైసీపీ కోవర్ట్ గా ఉన్న ఆ సోషల్ మీడియా వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వానికి ఆ జిల్లా ఐఏఎస్ అధికారికి చేస్తున్న మోసం తేట తెల్లం కావడం తథ్యం. అంతేకాదు ఈ సోషల్ మీడియా మాఫియా ఏ రేంజ్ లో ఉందంటే తాము ఎంత చెబితే అంతే ఆ ఐఏఎస్ యే కాదు.. ఆఖరికి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మా మాట వినాల్సిందే అన్నట్లుగా వారి బుద్ధి మార్చుకున్నారని తెలుస్తోంది. ఒక జిల్లాకు అత్యున్నతమైన ఆఐఏఎస్ పైనే ఈ సోషల్ మీడియా సిండికేట్ మేతగాడి ప్రయోగాలు చూస్తే ఎవరికైనా మంచి అధికారులను ఈ విధంగా చెడగొడుతున్నాడా అన్న విషయం ఇట్టే తెలిసిపోతుంది. ప్రస్తుతం ఆ మంచి ఐఏఎస్ ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలు కూడా వీరు చెబితేనే చేస్తున్నారు అన్నట్లుగా బాహ్య ప్రపంచంలో వీరు ( ఆ సిండికేట్ సోషల్ మీడియా) ప్రచారం చేసుకోవడం విశేషం. సోషల్ మీడియా మేనేజర్ గా ప్రభుత్వ కార్యాలయంలో కుర్చీ వేసి పెద్దపీట రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓ సోషల్ మీడియా మాఫియా కు తానే మేనేజర్ అన్నట్లుగా ఆ ఐఏఎస్ అధికారినీ పరిచయం చేసుకొని పదుల సంఖ్యలో సోషల్ మీడియా పేజీని ఒక సిండికేట్‌గా మార్చుకొని ఎవరు ప్రమోషన్ చేయకుండా అంతా తానే చేసే విధంగా ఆ జిల్లాను తన సోషల్ మీడియా చౌరవతో కబంధహస్తాల్లో ఉంచుకుంటున్నాడని ఆ సోషల్ మీడియా సిండికేట్. ఆ ప్రచారాన్ని ప్రమోట్ చేసేందుకు డబ్బు డిమాండ్ ఈ సోషల్ మీడియా సిండికేట్ ప్రధాన లక్ష్యం డబ్బు. డబ్బు కోసమే అన్నట్లుగా అనంత నగరంలో ప్రతిదీ చేపట్టారని తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో శ్రీకంఠం సర్కిల్లో డిజిటల్ హోర్డింగ్ కు పన్నులు ఎగ్గొట్టి నడిపిన ఘనుడు కూడా ఇతనేనట. అంతేకాదు ఇటీవల చిన్న పిల్లలు అందాల పోటీల ఫ్యాషన్ ప్రమోషన్స్ కు కూడా ఈ సోషల్ మీడియా సిండికేట్ ( వందలాది మంది స్పాన్సర్స్ వద్ద రూ, లక్షల్లో డబ్బులు ) వ్యవహారం నడిపాడని అయితే మేజర్ న్యూస్ అసలు విషయాలు బయటకు పెట్టడంతో ఆ దెబ్బకు ఆ కార్యక్రమం అటకెక్కిందని తెలిసింది. ఇటీవల జరిగిన సే టూ నో డ్రగ్స్ కార్యక్రమానికి సంబంధించి ఒక ఆమె సంగీతకురాలు హైదరాబాద్ నుంచి అనంతపు రానికి వచ్చి మారథాన్ జరపాలంటే దాన్ని ప్రమోట్ చేసేందుకు ఆ సోషల్ మీడియా మాఫియా మేనేజర్ ను కోరారు. ఆ కోరిన మహిళ ఎవరు కాదు తెదేపా యువ జాతీయ అధ్యక్షుడు లోకేష్ కు సుపరిచితురాలు. జిల్లాలో ఎవరు తెలియని కారణంగా అంతటి వ్యక్తి ఈ సోషల్ మీడియాను కోరగా వారు ఆమె వద్ద నుండి భారీగా డబ్బులు డిమాండ్ చేయడం ఆమె తిరస్కరించడంతో మంచి కోసం ప్రజలకు ఉపయోగపడే ఆ కార్యక్ర మాన్ని ఈ సిండికేట్ ప్రమోట్ చేయడం ఆపేసింది. అంతటితో ఆగకుండా ప్రమోట్ చేయకూడదని ఇతరులకు కూడా ఒక హుకుం జారీ చేయడాన్ని ఆమె గమనించి, తనదైన సోషల్ మీడియా ద్వారా ఆ ప్రచారాన్ని దిగ్విజయంగా ముగించుకుంది. అంతే కాదు ఆ సోషల్ మీడియా సిండికేట్ పేజీలతో జిల్లా అధికారిక పేజీ కొలాబరేషన్ చూసి అందరూ ముక్కున వేలు వేసుకుంటున్నారు..చిల్లర కాసులకు టీ కొట్టు వారి దగ్గర కూడా డబ్బులు దండుకునే ఆ సిండికేట్ మాఫియా వారితో ఆ మంచి ఐఏఎస్ తప్పటడుగులు వేస్తున్నారా ఆ అధికారికారిక పేజీ కొలాబరేషన్ ఎలా అని పలువురు ప్రముఖులు వారిలో వారే మదన పడుతున్నారు. ఇప్పటికైనా ఆ మంచి ఐఏఎస్ అధికారి ఆ సోషల్ మీడియా మాయ నుండి గత ప్రభుత్వానికి కోవర్ట్ గా పనిచేసిన ఆ సోషల్ మీడియా వ్యక్తి చెర నుండి బయటకు వచ్చి నిజా నిజాలను ప్రజల పడుతున్న కష్టాలను తెలుసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి :కలెక్టర్

▸▸ మొదటి పేజీ తరువాయి

కేశవనాయుడు, శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, 490 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు నిర్దేశించిన గడువు లోపల సకాలంలో పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల, గ్రామస్థాయి అధికారులు కూడా పిజిఆర్ఎస్ అర్జీలను చిత్తశు ద్ధితో పరిష్కరించేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి అర్జీకి నిర్ణీత గడువు ఉంటుందని ఆ గడువులోపలే అధికారులు సదరు అర్జీలను పరిష్కరించాలన్నారు. తాను క్షేత్ర స్థాయి పర్యటనలకు వచ్చినప్పుడు పి జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారం కాలేదని ఎవరైనా అర్జీదారుడు తన దృష్టికి తెస్తే సంబంధిత ఉద్యోగిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి అధికారులందరూ అర్జీలను అత్యంత జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. ఆర్జీలు అన్నింటికీ ఎండార్స్మెంట్లను అర్జీదారులకు పంపడం జరుగుతోందన్నారు. ప్రజల నుండి పలుమార్లు అందే అర్జీలను పరిశీలించడానికి ఒక విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఆ విధానంలో ముందుగా అర్జీ దారుని ఆధార్ నెంబర్తో గతంలో వారు ఏదైనా అర్జీలను ఇవ్వడం జరిగిందా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఏఏ సందర్భాల్లో ఇచ్చారో ఆ వివరాల న్నింటిని గులాబీ రంగు పేపర్ నందు నమోదై ప్రింట్ కావడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆధారంగా ఆ పిటీషన్ గతంలో ఎందుకు పరిష్కరిం చలేకపోయారో అధికారులు కూలంకుశంగా పరిశీ లించాల్సి ఉంటుందన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో మరింత నాణ్యత పెరగాలన్నారు. మండల స్థాయి అధికారులు వివిధ శాఖలకు చెందిన డివిజన్, జిల్లా స్థాయి అధికారుల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తద్వారా ఇతర శాఖలకు సంబంధించిన అర్జీల ఎండార్స్మెంట్‌లో సంబంధిత శాఖల అధికారి పేరుతో పాటు ఫోన్ నెంబర్ ను అర్జీదారునికి ఇచ్చేందుకు వీలుంటుందన్నారు. సమస్యల పరిష్కారంలో వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు ఇతర సిబ్బంది ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి తహసిల్దార్లు, ఎంపీడీవోలు పూర్తి సహాయ సహకారాలను అందించాలని అన్నారు. కొన్ని అర్జీలు పరిష్కరించే సమయంలో అర్జీదారుల వంశవృక్షాన్ని గురించి కూడా అధికారులు తెలుసుకొని ఉండాలన్నారు. టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమా నికి సంబంధించి కరపత్రాలను, పోస్టర్లను జిల్లా కలెక్టర్, జెసి ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.టీబి రహిత భారత్ కు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటి సీఈఓ రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా ఈబి దేవి, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిసిహెచ్ఎస్ డా పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్, డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, ఐసిడిఎస్ పిడి. నాగమణి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, స్థానిక తహసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా, పామిడి, యాడికి మండలాల తహశీల్దార్లు, వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ సి షాపును తనిఖీ చేసిన తహసిల్దార్



**లేపాక్షి, మేజర్ న్యూస్:** లేపాక్షి పంచాయతీ పరిధిలోని 14వ ఎఫ్ సి షాప్ ను సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా తాసిల్దార్ సౌజన్య లక్ష్మి తన సిబ్బందితో తనిఖీ నిర్వహించారు. దుకాణంలోని సరుకులతో పాటు బియ్యం పరిశీలించి లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రేషన్ పంపిణీలో బాధ్యతగా వ్యవహరించి లబ్ధిదారులకు సరైన సమయంలో సరుకులు అందించాలన్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు దుకాణంలో ఉన్న సరుకుల వివరాలను పట్టికలో రాసి ఎవరికైనా సమాచారం అందేటట్టు ఉండాలి సర్వర్ సమస్యపై టెక్నీషియన్ తో మాట్లాడి మండల వ్యాప్తంగా ఉన్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించి ఇలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. తహసిల్దార్ వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీల, వీఆర్వో రాజేష్ ఉన్నారు.

## తలారి రంగయ్య పాదయాత్రను విజయవంతం చేద్దాం

**మండల వైసీపీ నాయకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆర్డిటీ సంస్థను పరిరక్షించి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరింపజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఈ నెల 4న చేపడుతున్న పాదయాత్రను విజయవంతం చేయాలని బెలుగుప్ప మండల కేంద్రంలోని వైయస్సార్ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పాటిల్ శ్రీనివాస్ ఇంటిలో వైసీపీ నాయకులు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఆర్డిటీ సంస్థకు అండగా మేమున్నామంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సూచనలతో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపడుతున్న పాదయాత్రకు ప్రతి ఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, కన్వీనర్ మచ్చన్న, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, శివలింగప్ప, యలగల వంక శ్రీనివాసులు, సంతోష్ రెడ్డి గుండ్లపల్లి వెంకటరెడ్డి, పాతన్న, కరుణాకర, తిమ్మారెడ్డి, నరిగన్న, ఎర్రి స్వామి, పురుషోత్తం రాజు, పాలు తిప్పే స్వామి, పూల ప్రసాద్, విరుపా పల్లి రాజేష్, ఆవులన్న నారాయణస్వామి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## 4న వెన్నుపోటు దినం కార్యక్రమం జయప్రదం చేయండి

**-ఎంపీపీ కరణం పుష్పావతి**



**విడపనకల్, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీన ఉరవకొండలో నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ కరణం పుష్పావతి, వైసిపి మండల కన్వీనర్ రమేష్, ఉపాధ్యక్షుడు నాగేంద్ర, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు సుంకన్న ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ కరణం పుష్పావతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 4వ తేదిన ఉరవకొండలో జరిగే వెన్నుపోటు కార్యక్రమానికి మండల, గ్రామాలలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, వైసిపి కార్యకర్తలు దేశాయి సిద్ధార్థ, గిరిబాబు, రాజశేఖర్, రామాంజినేయులురెడ్డి, ఉమాశంకర్, హంపయ్య, ధనుంజయ్యరెడ్డి, తిమ్మరాజు, హనుమంతు, రాఘవేంద్ర, షణ్ముఖగౌడ్, మాలాపురం రామాంజనేయులు, ఓబులప్ప, నాగరాజు, శ్రీరాములు, మల్లికార్జునరెడ్డి, పెద్దన్న, రామన్న, సోమశేఖర్, అశోక్, దామోదర్ రెడ్డి, రమేష్ రెడ్డి, కావలి వెంకటేష్, శ్రీనివాసులు, మహేష్, మడకశిర, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులను అరెస్ట్ చేయాలి

**-గుత్తి గ్రీవెన్స్ లో కలెక్టర్ కు బిసి నేత డా మాధవ్ ఫిర్యాదు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ నందు గుంతకల్లు మండలం తిమ్మాపురం గ్రామంలో ఆయుర్వేద కళాశాల నిర్వాహకులు డాక్టర్ బి వెంకటేశ్వర్లు మరియు గోపాల్ సర్వే నెంబర్ 63 నందు దాదాపు ఒక ఎకరం పొలం భూకబ్జా చేసిన విషయమును ఇటీవల రెవెన్యూ సదస్సులో భాగంగా గుంతకల్లు ఎమ్మార్వో రికార్డులు పరిశీలించి సంబంధిత వ్యక్తులు బీసీ కులానికి చెందిన స్వర్గీయ సండే పోతురాజుకు చెందిన వ్యవసాయ భూమిని ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా ఆక్రమించుకొని, నిర్మాణాలు చేసినట్లు ఎండార్స్మెంట్ రూపంలో ఆర్.సి.నెంబర్.171/2025/బి సిఎంఒ/2749/2025 నివేదికలో పొందుపరిచారు. దీని ఆధారముగా భూకబ్జా దారుల ను అరెస్ట్ చేయాలని, గతములో దాడికి పాల్పడి గాయపరిచిన గోపాల్ ను పోలీసు వారి 2022 ఎమ్మెల్సీ రిపోర్టు ప్రకారం అరెస్ట్ చేయాలని, వీరిపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలు చేయాలని పిర్యాదు చేశారు. అలాగే వ్యవసాయ పనులకు ఆటంకం కలిగించకుండా వారిపై చర్య తీసుకోవాలని పోలీసు శాఖకు ఆదేశాలు ఇవ్వాలని బిసి ఉపాధ్యాయ నేత డా సందే మాధవరావు తెలియచేశారు.

## వెన్నుపోటు దినం పోస్టర్లు ఆవిష్కరణ

**-ఇది మంచి ప్రభుత్వం కాదు ముంచే ప్రభుత్వం**

**-మండల వైసీపీ నాయకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వం కాదని ముంచే ప్రభుత్వం అని, ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి గెలుపొందిన తర్వాత లక్ష 80 వేల కోట్లు అప్పుచేసి పింఛన్ల మినహా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, కూటమి ప్రభుత్వం చేసిన మోసానికి ఈ నెల 4వ తేదీ ఉరవకొండ లో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొనడానికి మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, మండల వైఎస్సార్ కన్వీనర్ చిన్న మ చన్న పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కురుబ శ్రీనివాసులు స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టి నమ్మించి గెలిచి సంవత్సరం గడిచిన హామీలు నెరవేర్చలేందని, అప్పులు మాత్రం తెస్తున్నారని అవి ఏం చేస్తున్నారో తెలియదు అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి నిధులు లేవు కానీ, సీఎం హెలికాప్టర్ కొనడానికి, అమరావతి కట్టడానికి మాత్రం డబ్బులు ఉన్నాయన్నారు. గత సంవత్సర కాలం నుండి అమ్మ ఒడి, ఉచిత బస్సు, పెన్షన్లు, రేషన్ కార్డులు, పక్కా గృహాలు ఇవ్వలేదన్నారు. రెండేళ్ల కరోనా కష్టకాలంలో సంపద లేకున్న సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు జగనే అన్నారు. సీఎం చంద్రబాబు ఈ సంవత్సరమైనా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారా లేదంటే ప్రజలకు వెన్నుపోటు పొడుస్తారా అని అన్నారు. ఈ కార్యక్రమంలో యలగల వంక శ్రీనివాసులు, సంతోష్ రెడ్డి, వెంకటరెడ్డి, పాతన్న, కరుణాకర్, తిమ్మారెడ్డి, నరగన్న, ఎర్రిరస్వామి పురుషోత్తం రాజు పూల ప్రసాద్, పాల తిప్పేస్వామి, రాజేష్, నారాయణస్వామి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు

**వర్షాకాలం వస్తున్న తాగునీటి కష్టాలు తప్పడం లేదు..**



**కూడేరు మేజర్ న్యూస్:- ఉరవకొండ** నియోజకవర్గం కూడేరు మండల కేంద్రంలో పలు కాలనీలలో గత నెల రోజులుగా తాగునీరు లేక ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అర్థం కాని పరిస్థితిలో చేసేది ఏమీ లేక సోమవారంఎంపీడీవో కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో మహిళలు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాళీ బిందెలతో నిరసనకు సిద్ధమైన మహిళలకు కు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణమూర్తి, అఖిల భారత రైతు కూలి సంఘం రాయుడు మహిళలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం (ఆ వ్యా క స) జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ వర్షాకాలం వస్తావున్న ప్రజలకు త్రాగునీటి కష్టాలు తప్పడం లేదని గత నెల రోజులుగా మండల కేంద్రంతో పాటు పలు కాలనీలలో గ్రామాలలో తీవ్ర త్రాగునీటి సమస్యతో మహిళలు ఇబ్బంది పడతా ఉన్నాకనీసం అటు అధికారులు గాని ఇటు ప్రజా ప్రతినిధులు గాని తాగునీటి కష్టాలను పట్టించుకోవడం లేదని (ఆ వ్యా కా స) కృష్ణమూర్తి అన్నారు. ఎండాకాలంలో అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు గాని ప్రజలను పట్టించుకోకపోవడం వల్ల ముందస్తు చర్యలు చేపట్టక పోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని వారు ప్రశ్నించారు . కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో శనివారం రోజున పెన్షన్ పంచారన్న సంబరాన్ని ప్రజలు మరవకముందే తీవ్ర తాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారని కనీసం అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని కనీస పరిరక్షణ లేకుండా పోయిందని, ప్రజలు త్రాగునీటి కోసం ఎదురు చూస్తా ఉన్న తరుణంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం ప్రజలకు బుటకపు మాటలు చెబుతూ అదిగో నీరు వస్తుంది, ఇదిగో నీరు వస్తోందిని కాలయాపన చేస్తూ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారే తప్ప ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చలేకపోయారని తాగునీటి కష్టాలు తీర్చలేని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకని మహిళలు ప్రశ్నించారు.. రోడ్డుపై బైఠాయించిన విషయం తెలుసుకున్న సిఐ రాజు అధికారులతో మాట్లాడి ప్రజలను రోడ్లపై బైఠాయించిన సందర్భంగా రోడ్డును ఖాళీ చేసి విధముగా ఆయన చర్యలు చేపట్టారు..

## రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన తహసిల్దార్ షర్మిల, సర్పంచ్ రామ్మోహన్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో సోమవారం రేషన్ పంపిణీ కార్యక్రమం తహసిల్దార్ షర్మిల, సర్పంచ్ రామ్మోహన్ చేతుల మీదుగా ప్రారంభించి, అనంతరం కేకును కట్ చేసి లబ్ధిదారులకు అందించారు తర్వాత సర్పంచ్ రామ్మోహన్ మాట్లాడుతూ ఎండియు వాహనాల ద్వారా ప్రజలకు సక్రమంగా నిత్యవసర సరుకులు పంపిణీ జరగలేదని, కూలీకి పోయే కూలీలు ఇంటి దగ్గర ఉండి సరుకులు తీసుకుని వారిని ఆరోజు కూలీలకు కూలి లేకుండా పోయేదని, ఎండియు వాహనాన్ని ఒక చోట నిలబెట్టి లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు అందించే వారిని, ఈ వ్యవస్థ ద్వారా ప్రభుత్వానికి 1650 కోట్లు నష్టం రావడం జరిగిందని ఈ విషయం కూటమి ప్రభుత్వం తెలుసుకొని ఎండియు వ్యవస్థను రద్దుచేసి పాత వ్యవస్థను మరల తీసుకొచ్చారన్నారు. 15 రోజుల్లో లబ్ధిదారులు ఎప్పుడైనా రేషన్ షాపులో నిత్యవసర సరుకులు తీసుకోవచ్చని, ఈ వ్యవస్థ ద్వారా నూరు శాతం నిత్యవసర సరుకులు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామదాసు, వీఆర్వో వెన్నెల, టిడిపి నాయకులు ఎర్రి స్వామి స్టోల్ డీలర్ రామాంజనమ్మ, రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల పై ఆదివారం స్థానిక అశోక్ నగర్ లోని ఇండోర్ స్టేడియంలో యువతకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా క్రీడాపాధికార సంస్థ, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి బి వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు... చిన్న వయసులోనే యువత బానిసైతే... ఉజ్వల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలియజేశారు. వీటివల్ల అనారోగ్యాల బారిన పడకుండే కాకుండా.... కుటుంబాలకు కూడా ఆర్థికంగా చితికి పోతాయని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం అధికారి శ్రీనివాసులు, యువ కేంద్ర సంఘటన్ సుధాకర్, పి వి కే ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ పాల్గొని యువతకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల దుష్పరిణామాలపై పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం యువతకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించి..... విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలంలోని మద్దివారిగొంది గ్రామంలో సోమవారం శ్రీ సీతారాముల, శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే కందికుంటకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పూజల అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ వెంకటేష్, నాగరాజు, చిన్నోడు (నరసింహులు), దోనకొండ ఆనంద్, దాసిరెడ్డి, అక్రమ్ భాష,శ్రీ రాములు తదితరులు పాల్గొ న్నారు.

## పారదర్శకంగా రేషన్ పంపిణీ

**పరిగి మేజర్ న్యూస్:**ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా నిర్ణీత సమయాలలో రేషన్ సరఫరా సక్రమంగా జరగాలని తాసిల్దార్ హసీనా సుల్తానా అన్నారు.సోమవారం పరిగి మండలం చిన్నపల్లి గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా రేషన్ సరఫరా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చౌక దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సరైన కొలతలతో ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా సరకులు అందించాలన్నారు. ప్రతి నెల 1 తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 12,00 గంటల వరకు,సాయంత్రం 4.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు రేషన్ షాపులలో కార్డుదారులకు సరుకులు అందించాలన్నారు. 30

## వైసిపి మండల ఎస్టి సెల్ అధ్యక్షుడిగా విజయ్ కుమార్ నాయక్



**అమడగూరు ,మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ బలోపేతానికై రాష్ట్ర కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేస్తున్న సందర్భంలో అమడగూరు మండల ఎస్టి సెల్ సంఘం మండల అధ్యక్షునిగా విజయ్ కుమార్ నాయక్ నియమించారు. ఈ సందర్భంగా భుక్యా విజయ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ తండా లో నెలకొన్న సమస్యలపై నిత్యం శ్రమిస్తాన ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ బలోపేతా నికి కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ అవకాశాన్ని కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ శాసన సభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ జయప్ప, తుమ్మల సర్పంచ్ రంగారెడ్డి , మండల వైఎస్సార్సీపీ మండల బూత్ కమిటీ కో కన్వీనర్ కందుకూరి లక్ష్మీనారాయణ ,వైసిపి మండల ప్రధాన కార్యదర్శి ఎస్ రవీంద్ర నాయక్ , వైఎస్సార్సీపీ మండల కమిటీకి, అనుబంధ విభాగాల మండల అధ్యక్షులకు, మండల సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సమాచార హక్కు ఐక్యవేదిక నూతన మహిళా కమిటీ ఏర్పాటు..

**-జిల్లా అధ్యక్షురాలుగా దేవరకొండ జయమ్మ.. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనసూయ.. కోశాధికారిగా సరిత నియామకం**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** సమాచార హక్కు ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు లాల్యా నాయక్ సూచనల మేరకు అనంతపురం జిల్లా నూతన మహిళా కమిటీని ప్రకటించారు. అనంతపురం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా దేవరకొండ జయమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనసూయ, కోశాధికారిగా సరితాలను నియమించారు. స్థానిక కార్యాలయంలో వీరికి నియామక ఉత్తర్వులు అందించారు. నేటినుండి ఉత్తర్వులు అమలులో ఉంటాయని వీరి పదవి కాలం రెండు సంవత్సరాల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయమ్మ అనసూయ మాట్లాడుతూ... సమాచారం పౌరుల ప్రాథమిక హక్కు అన్నారు. గోప్యత లేని పాలన సమాచార హక్కు ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. తమపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మండల స్థాయిలో ఆర్టిఐ కమిటీలను బలోపేతం చేయడంతో పాటు విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తమకే అవకాశం కల్పించిన వ్యవస్థాపక అధ్యక్షులు లాల్య నాయక్, జిల్లా అధ్యక్షులు ఎంసీ బాలన్న, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ సామ్రాట్ మధు లకు ధన్యవాదాలు తెలిపారు.

## 5న రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశంకు తరలిరండి

**- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని సుప్రీంకోర్టు కమిషన్ నివేదిక ప్రకారం మాదిగలకు మాలలకు 6.5,7.5 శాతం మాదిగ జాతికి 30 ఏళ్ల ఉద్యమం పోరాటంలో ఈ సమన్యాయం కాదని, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరూపొగు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మాదిగలకు7 శాతం, మాలల కు 7 శాతం ,ఉపకులాలకు 1శాతం రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని ఈనెల 5న అమరావతిలో జరుగు రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# యోగాసనాలతో శారీరక రుగ్మతలు దూరం - కలెక్టర్

**-ప్రతి ఒక్కరూ యోగసనాలు వేయాలి**
**-గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించేందుకు రూ.50లక్షలు మంజూరు**



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి పట్టణంలోని గుత్తి కోట గుర్రపు శాలలో సోమవారం యోగాంధ్ర 2025లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ మాలోల, గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డా ఈబి దేవి, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్, జిల్లా అధికారులు, గుత్తి పట్టణ ప్రజలు, వివిధ శాఖలకు చెందిన మండల అధికారులు, గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, విద్యార్థినీ విద్యార్థులు, యోగా సాధకులు, గుత్తి కోట పరిరక్షణ సమితి సభ్యులు, తదితరులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రకారం యోగా మాసంలో భాగంగా జిల్లాలో 4 పర్యాటక ప్రదేశాలలో ఒకటైన గుత్తి కోటను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. చారిత్రాత్మకమైన గుత్తి కోటలో సోమవారం ఉదయం 7.00 గంటల నుంచి 8:30 వరకు యోగా అభ్యాసాన్ని చేయడం జరిగిందన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు.గుత్తి ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి నెలలో నిర్వహించడానికి ప్రభుత్వం 50 లక్షలు మంజూరు చేసిందన్నారు. . ఈ సందర్భంగా స్థానిక యోగా గురువు కృష్ణయ్య, గుత్తి కోట పరిరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ లను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు స్థానిక మహర్షి దయానంద గురుకులంకు చెందిన ఎన్ సి సి విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖకు చెందిన యోగా గురువులు గురు రాజారావు, కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం అని ధర్నా చేస్తే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే

**- ఉషశ్రీ చరణ్ కి 30 వేల ఓట్లతో ఓడించినా.. మార్పు రాలేదు**
**-మహిళలను గౌరవించలేని వైసిపి**
**- తల్లి, చెల్లిని గెంటేసిన వ్యక్తి జగన్**
**- వైసిపి జిల్లా అధ్యక్షురాలు పై మండిపడ్డ ఎమ్మెల్యే కందికుంట**



**కదిరి, మేజర్ న్యూస్ :**జూన్ 4వ తేదీన ప్రజా కంటక పాలన అందించిన వారికి బుద్ధి చెప్పి ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, వైసిపి వెన్నుపోటు దినమని ధర్నా నిర్వహిస్తే ప్రజాస్వామ్యాన్ని వైసిపి నేతలు అపహాస్యం చేసినట్లేనని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వైసిపి పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మహిళలను గౌరవించలేని, మంచి మర్యాదలు లేని పార్టీ వైసీపీ పార్టీ అన్నారు. కదిరిలో గొడ్డలి కొనుగోలు చేసి సొంత బాబాయిని హత్య చేశారని, గొడ్డలి పోటుకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో స్వార్థం కోసం తల్లి చెల్లిని వినియోగించుకున్న జగన్, తర్వాత వారిని విస్మరించారని, వివేక కుమార్తెకు న్యాయం చేసి వెన్ను పోటు గురించి మాట్లాడితే బాగుంటుందని సూచించారు. తలుపుల మండ లంలో హంద్రీనీవా ద్వారా కొండారెడ్డి చెరువుకు నీటిని అందించామని, మీరు వెళ్లి చూడొచ్చు అన్నారు. వైసిపికి చిత్తశుద్ధి లేదని, అసలు జగన్ రెడ్డి.. 11 రెడ్డి ఎందుక య్యారో సమాధానం చెప్పాలన్నారు. కదిరి నియోజకవర్గంలో 22 కోట్లతో గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేశామని, మరో మూడు కోట్లతో రోడ్ల సైతం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. వచ్చే నెలలో హంద్రీనీవా పనులు కూడా నియోజవర్గం లో పూర్తి అవుతా యని తెలియజేశారు. కదిరి రాయచోటి రోడ్డు ను చెప్పిన మేరకే పూర్తి చేశామని, తెలిపారు. గ్రామాల లోకి వెళితే ఈ సంవత్సరంలో ఎంత అభివృద్ధి చెబుతారని మాజీ మంత్రికి సూచించారు. వెన్నుపోటు దినం అంటూ మాట్లా డడం మాజీ మంత్రికి సిగ్గు ఉండాలని విమర్శించారు. మాజీ మంత్రి ఈసారి మాట్లా డితే వారి ఇంటికి వెళ్లి, ఉషశ్రీ చరణ్ కు చీర సారే పెట్టి, నేను చూసిన అభివృద్ధి ఏంటో చూపుతామని పేర్కొన్నారు. అసలు నియోజకవర్గాలు మారే ఉషశ్రీ చరణ్ కి ప్రజలు 30 వేల ఓట్లతో బుద్ధి చెప్పారని, అయినా ఇప్పటికి కూడా మాజీ మంత్రికి మార్పు రాలేదంటూ విమర్శించారు. మహిళలను గౌరవించలేని పార్టీ వైసీపీ అని ప్రజా సమస్యల పట్టణ పార్టీ వైసీపీ అని రాష్ట్ర అభివృద్ధి మరిచిన పార్టీ వైసీపీ అంటూ మండిపడ్డారు. ఒకసారి కదిరి నియోజకవర్గం పట్ల తక్కువగా మాట్లాడితే వైసీపీ జిల్లా అధ్యక్షురాలికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, అహ్మద్ అలీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎఫ్ జవాన్ సోషల్ మీడియా వీడియోతో స్పందించిన రెవిన్యూ అధికారులు

**-బిఎస్ఎఫ్ జవాన్ భూ సమస్యపై క్షేత్రస్థాయికి రెవిన్యూ అధికారుల పరుగో పరుగు.**



**అమరాపురం,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉదుగూరు గ్రామం బిఎస్ఎఫ్ జవాన్ జమ్మూ కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న డి నరసింహమూర్తి ఆదివారం సోషల్ మీడియా వేదికగా తన భార్య వాళ్ళ తండ్రి భూమిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కబ్జా చేశారని వీడియో వైరల్ కావడంతో అధికారులు హుటాహుటిన స్పందించి కేశివరం గ్రామం లో ఉన్న బిఎస్ఎఫ్ జవాన్ కు సంబంధించిన భూమి వివరాలకై సోమవారం క్షేత్రస్థాయి పరిశీలన బాట పట్టారు. బిఎస్ఎఫ్ జవాన్ సోషల్ మీడియా వేదికగా వైరల్ అయిన వీడియో వివరాలు ఇలా ఉన్నాయి. నమస్తే సార్ నేను డి. నరసింహమూర్తి బిఎస్ఎఫ్ జవాను జమ్మూ కశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నాను. ఉదుగురు విలేజ్, హాలుకూరు(పోస్ట్), మడకశిర తాలూకా, శ్రీ సత్య సాయి జిల్లా నా భార్య వాళ్ళ నాన్న భూమిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు అనే అతను మా భూమినీ కబ్జా చేయడం జరిగింది. మా భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నాడు. సర్వే నంబర్ 366-6, 366-7, 366-8, 366-9. స్టేషన్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా వాళ్ళకు న్యాయం జరగట్లేదు. మీరు మాకు సరైన న్యాయం చేస్తారని భావించి నా ఆవేదన మీతో చెప్తున్న సార్ దయచేసి మీరైనా నాకు న్యాయం కల్పిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అంటూ మంత్రి నారా లోకేష్ మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వారికి వీడియో ద్వారా సందేశాన్ని పంపడంపై ఒక్కసారిగా అధికారులు తాసిల్దార్ లక్ష్మీ నరసింహ, స్థానిక ఎస్ఐ ఇషాక్ బాషా, ఆర్ ఐ విన్సెంట్ పాల్ లు భూ కబ్జాదారుడు అంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు వారి కుటుంబీకుల నుంచి వివరాలు రికార్డులు పరిశీలించి ఉన్నతాధికారులకు పంపించినట్లు స్థానిక తాసిల్దార్ లక్ష్మీనరసింహం తెలిపారు.

## సంక్షేమ శాఖలలో బదిలీలు పారదర్శకంగా జరిగితే సమాచారం ఎందుకు ఇవ్వరూ?

**అనంతపురం రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో అధికారులు, ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే జిల్లా సాంఘిక, బిసి, గిరిజన సంక్షేమ శాఖలో వార్డెన్లు, నాలుగో తరగతి ఉద్యోగులు, ఇతర రెగ్యులర్ ఉద్యోగుల బదిలీలకు ఇటీవలే కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. ముఖ్యంగా ఐదేళ్లు ఒకే చోట పనిచేసిన ఉద్యోగి తప్పనిసరి బదిలీ, రిక్వెస్ట్ బదిలీ, మెడికల్, స్పోజ్ తదితర బదిలీలకు ప్రభుత్వం తగిన మార్గ నిర్దేశకాలు, ఎప్పటిలోగా బదిలీలు పూర్తి చేయాలి అనే అంశాలపై పత్రికల ద్వారా సమాచారం అందించారు. అనంతపురం జిల్లాలో కూడా వివిధ శాఖల ఉద్యోగుల బదిలీలు, కౌన్సెలింగ్ సమాచారం ఆయా శాఖల జిల్లా అధికారులు పత్రికల ద్వారా సమాచారం తెలియజేస్తున్నారు.అయితే బదిలీల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి జిల్లా సాంఘిక, బిసి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు మాత్రం వార్డెన్లు, నాలుగో తరగతి ఉద్యోగులు, రెగ్యులర్ ఉద్యోగులు బదిలీలకు సంబంధించి ఎప్పటినుంచి అర్జీలు తీసుకున్నారు, బదిలీలకు ఎన్ని అర్జీలు వచ్చాయి, కౌన్సిలింగ్ ఎప్పుడు నిర్వహిస్తారనే కనీస సమాచారం కూడా పాత్రికేయులకు అందించలేదు. కానీ అధికారులను అడిగితే మాత్రం బదిలీలన్నీ పారదర్శకంగా, ఓపెన్ గానే చేపట్టామని చెబుతున్నారు.. వివరాలు మాత్రం ఇవ్వడం లేదు. మరి అంత ఓపెన్ గా పారదర్శకంగా.. కౌన్సిలింగ్ నిర్వహిస్తే పత్రికలకు ఎందుకు సమాచారం అందించలేదో ఆయా శాఖల అధికారులు సమాధానం చెప్పాలి. సంక్షేమ శాఖల బదిలీల ప్రక్రియలో పారదర్శకతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జవహర్.

**– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



మడకశిర మేజర్ న్యూస్:. విజయవాడ పట్టణంలోని ఎన్టీఆర్ పరిపాలన భవనంలో ఉన్న ఎస్సీ కమిషన్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కొత్తపల్లి శామ్యూల్ జవహర్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం ఆయనకు ఎమ్మెస్ రాజు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ,. దళిత నాయకుడిగా తెలుగు దేశంపార్టీకి విశేష సేవలు అందించిన కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కు తెలుగుదేశంపార్టీ అత్యున్నత స్థానాన్ని కట్టబెట్టి,దళితులపై ఉన్న అభిమానాన్ని ఎప్పటికప్పుడు నిలబెడుతూనే ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ గా జవహర్ దళితులకు విశేషమైన సేవలు అందించాలని ఎమ్మెస్ రాజు ఆయనను కోరాను. రానున్న కాలంలో ఉన్నత స్థానానికి ఎదగాలని, భావి దళిత యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఎమ్మెస్ రాజు ఆకాంక్షించారు.

## విజయవంతంగా మెగా రక్తదానం

**–ఉచిత మొక్కల పంపిణీ – రక్తదానం చేసిన శ్రీధర్స్ విద్యార్థులు..**
**– మొక్కలు పంపిణీ చేసిన ప్రాణదాత అధ్యక్షులు ఎలుగు సురేష్ కుమార్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో శ్రీధర్స్ సీసీఇ కోచింగ్ సెంటర్, ప్రాణదాత సామజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదానం, ఉచిత మొక్కలు పంపిణీ కార్యక్రమం స్థానిక సి సి ఈ కోచింగ్ సెంటర్ లో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ మల్లికార్జున శర్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈబి దేవి, ప్రముఖ సైకాలజిస్ట్, ప్రాణదాత అధ్యక్షులు ఎలుగు సురేష్ కుమార్, రెడక్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్ పర్సన్ కాపు భారతి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి మోహనకృష్ణ, జిల్లా రెడక్రాస్ సొసైటీ సభ్యులు హాజరై కార్యక్రమంలో రక్తదానం ప్రాధాన్యత ప్రకృతి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమాన్ని డైరెక్టర్స్ శేషు కుమార్, అరవింద్ తమ కోచింగ్ సెంటర్ విద్యార్థులును ప్రోత్సహించి స్వచ్ఛందంగా రక్తదానం చేయించారు. కార్యక్రమం హాజరైన అందరికీ ఎలుగు సురేష్ కుమార్ మొక్కలు ఉచితంగా దానం చేసి వాటిని నాటి సంరక్షణ చేయాలని మనవిచేస్తూ అలానే రక్త దాన అవస్యకతను తెలియజేస్తూ తన కాలికి 13 సార్లు ఆపరేషన్ అయ్యినప్పటికి 50 సంవత్సరాలు దాటినప్పటికీ 36వ సారి రక్తదానం చేస్తున్నానని, అపోహాలు మాని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అందరినీ అభ్యర్థించారు. ముఖ్య అతిధిగా హాజరైన అడిషనల్ ఎస్పీ రక్తం కృత్రిమంగా తయారు చేయలేరని మనకు మనమే సహాయం చేసుకోవాలని ఆపదలో ఉన్నవారికి రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్యాధికారి దేవి గారు ఆడపిల్లలు కూడా రక్తదానం కు ముందుకు రావడం చాలా హర్షనీయమని కొనియాడారు.ఈ సేవా కార్యక్రమంలో 80 మంది రక్తదానం చేశారు. శ్రీధర్స్ సిసిఈ 200 విద్యార్థులు, సిబ్బంది హాజరయ్యారు.



## ముస్లిం మైనార్టీలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

**– రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు**

**అనంతపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మూతవల్లిల అసోసియేషన్ అధ్యక్షులు అల్ హాజ్ కె.ఎం షకీల్ షఫీ ఆధ్వర్యంలో మత పెద్దల సూచనలతో అనంతపురం పట్టణం అశోక్ నగర్ ఖాబరుస్తాన్ ముందు భాగం లో నూతనం గా నిర్మించినట్టువంటి మస్జీద్ ఏ రహీమ్ ఖాద్రి అంగరంగ వైభవం గా ప్రారంభమైనది, ముఖ్య అతిధులు గా మత పెద్దలు మరియు అన్ని వర్గాలకు చెందిన రాజకీయం నాయకులు ఈ శుభ సందర్భం గా భక్తి శ్రదలతో హాజరై ప్రార్థనలతో మొదలెయ్ జోహార్ నమాజ్ కు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంనికి అనంతపురం సాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసలు, మరియు గ్రంధాలయం గౌస్ మొయిద్దీన్ నాయకులు అనేక మంది రావటంతో పాటు ఖాబరుస్తాన్ లో ఉన్న పెద్దలకు దుఆ చేసి అందరికి 4 వేల టన్నుల పూలుతోపాటు అత్తరు గంధం తయారు చేసి సమాధుల పైన వేంచటం జరిగింది. కార్యక్రమం తరువాత భోజనం వసతులు చేసారు, ఈ మసీద్ కు దాదాపు 70 లక్షల రూపాయలు ఖర్చు చేసి మసీదు లో ఏసిలు ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు కల్పించటం జరిగింది. మసీద్ నిర్వహణ



ఖర్చులనిమిత్తం ప్రతినెల మసీద్ పక్కనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించటం జరిగింది. ఈ కార్యక్రమనికి సాస్యన సభ్యులు దగ్గుపాటి ప్రసాద్, కాలువ శ్రీనివాసలు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాజీ ఎంపీ సైఫుల్లాహ్, నగర మేయర్ వసీమ్,కె ఎం జూనైద్, జీలన్,అంజు, షౌకత్ ఖాన్, సాదిక్,అడ్వకేట్ రెహమాన్, షబ్బీర్, హుస్సేన్, జఫ్ఫార్.తదితరులు పాలుగోన్నారు.

## మెగా ఉచిత వైద్య గుండె, కంటి పరీక్షలు

**- ముఖ్య అతిథిగాపాల్గొన్న యంగ్ లీడర్ కాలవ భరత్**

**గుమ్మగట్ట, మేజర్‌న్యూస్:** గుమ్మగట్ట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రాయదుర్గం శాసనసభ్యులు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు, గుమ్మగట్ట సర్పంచ్ కేకే విజయలక్ష్మి, మండల కన్వీనర్ గిరి మల్లప్ప. ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరాన్ని. నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం



ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల శ్రీనివాసులు తనయుడు యంగ్ లీడర్ కాలవ భరత్ పాల్గొన్నారు. కాలవ భరత్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా కాలవ భరత్ మాట్లాడుతూ గుమ్మగట్ట మండలంలో గుమ్మగట్ట గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సవేరా ఆస్పత్రి వైద్య సిబ్బంది చేత ఏర్పాటు చేసి గుండె, కంటి, పరీక్షలు నిర్వహించారని అన్నారు గ్రామాల నుంచి మంచి స్పందన లభించిందని మండలంలో వివిధ గ్రామాల నుంచి 150 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఇంతటి చక్కటి ఆకాశం కల్పించిన గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి సదాశివ మండల కన్వీనర్ గిరి మల్లప్ప అభినందించారు. ఈ కార్యక్రమానికి. క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న వీరాపురం సర్పంచ్ నాగరాజు. బేలోడు యువ నాయకుడు సంజీవ పై దొడ్డి రాజు . రంగసముద్రం శివ. బి టి పి అంజి బిటిపి రవిచంద్ర. లోకేష్. రమేష్ వన్నూరు స్వామి వైద్య సిబ్బంది. మణిమాల,చాకలి రామాంజనేయులు. పిడి వన్నూరప్ప డీలర్ తిప్పేసి. యశోదర ప్రజలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి ప్రజల సంక్షేమం చూడాలి

**- మాజీ మంత్రి శైలజనాథ్**
**-ఒక్క పథకమైన అమలు చేశారా?**
**- చంద్రబాబు మోసాలకు నిరసనగా 4న వెన్నుపోటు దినం**
**- నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి**
**-వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైస్సార్సీపీ శింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్.**

**బుక్కరాయసముద్రం మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను వెన్నుపోటు పొడిచారని అనంతరం వెంకటరామిరెడ్డి, సాకే శైలజనాథ్ విమర్శించారు. మండల కేంద్రంలో రామాలయం గుడి నందు ఈనెల 4వ తేదీ తలపెట్టబోయే వెన్నుపోటు దినం కార్యక్రమంపై మండల వైసీపీ శ్రేణులతో సాకే శైలజనాథ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి, అనుబంధ సంఘాల పరిశీలకులు సురేంద్ర హాజరై, వెన్నుపోటు దినం నిరసన పోస్టర్లను వైసీపీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కల్లబొల్లి మాటలతో చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. హామీలు అమలు చేయకుండా అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు



కార్యకర్తలు పై దాడులు చేయడమే కాకుండా అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలను పీడిస్తున్నారన్నారు. హామీలు అమలపై కూటమి ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకురావడమే లక్ష్యంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 4వ తేదీన ఆయా నియోజకవర్గాల్లోని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని కోరారు. నార్పల మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర నుంచి ప్రజలను భాగస్వామ్యం చేసుకొని ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాకే శైలజనాథ్ కోరారు.

# వడ్డే ఓబన్న అంటే.. ఒక సైన్యం, ఒక తిరుగుబాటు

**- విగ్రహావిష్కరణలో పరిటాల శ్రీరామ్, జనసేన మధు,**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తొలితరం స్వాతంత్ర సమరయోధుడు రేనాటి వడ్డే ఓబన్న అంటే ఒక వ్యక్తి కాదని.. ఆయన ఒక సైన్యం, ఒక తిరుగుబాటు, ఒక యుద్ధం, ఒక స్నేహం, ఒక నాయకత్వం అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని సిరికల్చర్ కార్యాలయం సమీపంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప, టీడీపీ వడ్డెర సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి, వడ్డెర కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా పరిటాల శ్రీరామ్ కు వడ్డెర్లు ఘన స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మాణాలు జరుగుతున్నాయని.. కానీ ఆ రోజుల్లో ఎలాంటి చదువు లేకుండా నగరాల్ని నిర్మించిన ప్రావీణ్యులు వడ్డెర్లు అని కొనియాడారు.ఎంతో కష్టమైన రాళ్లు కొట్టే వృత్తిలో చాలా మంది ప్రమాదవశాత్తు చనిపోతుంటారని.. అలాంటి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా వచ్చేలా కృషి చేస్తామన్నారు. అటవీ ప్రాంతంలో రాళ్లు కొట్టేందుకు అనుమతులు లేక రైడ్స్ జరుగుతుంటాయని.. ఇలాంటి అనేక సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, గత టీడీపీ ప్రభుత్వంలో కుల వృత్తుల వారికి పని ముట్లు ఇచ్చారని.. ఇప్పుడు కూడా అవి వచ్చేలా ప్రభుత్వంతో మాట్లాడతామన్నారు. వడ్డెర్ల కోసం ఎంత దూరమైనా నడిచేందుకు నేను సిద్ధంగా ఉంటానని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# సిల్టు పేరుతో నష్టం కలిగితే ఎవరు భరిస్తారు?

**యంత్రాలు ఉపయోగించి మరింత నష్టపరుస్తున్నారు**
**సిల్టు తొలగించడంపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం**
**పట్టణ ప్రజలు వ్యాపారస్తులతో సమావేశం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన సిల్టు తీయమంటే.. ఏకంగా రోడ్లు, కాలువలు, వ్యాపార సముదాయాల పునాదులు కూడా తవ్వుతున్నారని ధర్మవరంలోని వ్యాపారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మవరం పట్టణంలో గత పది రోజుల క్రితం వ్యాపార సముదాయాల ముందు డ్రైనేజీ కాలువల్లో సిల్టు తీత పనులు జెసిబిలతో చేయడం వలన తీవ్ర నష్టం వాటిల్లుతోంది. జేసీబీలతో ఇష్టానుసారం తవ్వకాలు చేస్తున్న విషయాన్ని వ్యాపారులు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శ్రీరామ్ ఈ పనులను సోమవారం రోజు పరిశీలించారు. వ్యాపారస్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కాలువల్లో సిల్టు తీయకపోవడం వలన సమస్య వస్తోందని తెలుసుకుని.. సిల్టు తీత పనులు చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకోసం 30లక్షలు నిధులు కూడా మంజూరయ్యాయి. అయితే ఈపనులు మనుషులతోనే చేయాలని టెండర్ అగ్రిమెంట్లలో ఉంది. కానీ ఇందుకు విరుద్ధంగా పట్టణంలో జేసీబీలతో ఇష్టానుసారం పనులు చేపట్టారు. మిషన్లు ఉపయోగించడం వలన కేవలం డ్రైనేజీలు మాత్రమే కాకుండా భవనాల పునాదులు, రోడ్లు దెబ్బతింటున్నాయని వ్యాపారులు శ్రీరామ్ తో ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే మ్యాన్ హోల్స్ పెట్టించుకోవాలని సూచనలు చేయకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తవ్వకాలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు.ప్రస్తుతం తొలగించిన దెబ్బతిన్న డ్రైనేజీ కాలువలను రోడ్లను మున్సిపాలిటీ వారే నిర్మించాలని బాధిత వ్యాపారస్తులు శ్రీరామ్ ను కోరగా.. దీనిపై అధికారులతో మాట్లాడుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిశే సుధాకర్, సంద రాఘవ, కొత్తపేట ఆది, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, రాళ్లపల్లి షరీఫ్, మాధవరెడ్డి, విజయ్ చౌదరి, సనత్ కుమార్, గరుగు వెంగప్ప, జింకల రాజన్న, బొట్టు కిష్ట, తదితరులు పాల్గొన్నారు.

# విత్తన వేరుశనగ కోసం నమోదు ప్రక్రియ ప్రారంభం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** విత్తన వేరుశనగ కాయలు కావాల్సిన రైతులు తమ పేర్లను మండలం లోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారిని బి. లక్ష్మీ ప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి మండలానికి 1583 క్వింటాళ్ల విత్తన వేరు శనగను ప్రభుత్వం కేటాయించింది. అందులో కే-6 రకం విత్తన వేరుశనగ 30 కేజీల బస్తా పూర్తి ధర రూ. 2790 లుగా ఉండగా, 40 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోను రైతు వాటాగా రూ.1674లు చెల్లించాలని, అర ఎకరం వరకు భూమి ఉన్న రైతులకు 30 కేజీల 1 వేరుశనగ బ్యాగ్, అర ఎకరం నుంచి ఎకరం లోపు భూమి ఉన్న రైతులకు రెండు బ్యాగు లను, ఒక ఎకరం పైన భూమి ఉన్న రైతులకు మూడు బ్యాగులు గరిష్టంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని బి.లక్ష్మీ ప్రియ తెలియజేశారు.

## వేరుశనగ విత్తనాల కోసం నమోదు చేసుకోండి

**- మండల వ్యవసాయ అధికారి ముస్తఫా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ మండల పరిధిలోని రైతులు వేరుశనగ విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ 2025 కు సంబంధించి వేరుశనగ విత్తనాలు అవసరమైన రైతులు రైతు సేవ కేంద్రాలలో నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.వేరుశనగతో పాటు కందులు, పెసలు, అలసంద, ఉలవలు, జీలుగ విత్తనాలు కూడా అందుబాటులో కలవు అని తెలిపారు. కావున ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మిషన్ స్కూల్ డెవలప్మెంట్ ప్లాన్ అమలుపై సమీక్ష

**- ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని పాఠశాలలు అభివృద్ధి ప్రణాళిక విషయంపై సమీక్ష సమావేశమును ఎంపీడీవో సాయి మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పరిశుభ్రత పెంపొందించడంపై ప్రత్యేక శ్రద్ధను కనపరచాలన్నారు. . ప్రణాళిక ప్రకారం క్రమబద్ధంగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపట్టినచో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా చక్కటి ఆరోగ్యాన్ని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 12వ తేదీ లోపు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు ముందు ఉండాలని వారు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత కోసం అన్ని శాఖల సహకారం ఎంతో హత్య అవసరమని వారు నొక్కి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు రాజేశ్వరి దేవి గోపాల్ నాయక్, మండల పరిధిలోని హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

**-తహసిల్దార్ విజయకుమారి**



**రాప్తాడు మేజర్ న్యూస్:** రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తాసిల్దార్ విజయ్ కుమార్ అన్నారు . సోమవారం మండల కేంద్రంలోని స్థానిక రేషన్ షాపులను సి ఎస్ డి టి జ్యోతి తో కలిసి తాసిల్దార్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్లకు ఆమె సూచించారు ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతినెల రేషన్ షాపుల్లో సరుకులు తీసుకోవచ్చునని లబ్ధిదారులు రేషన్ షాపుల్లో సరుకులు అయిపోతాయని ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఇది గమనించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డీలర్ అలివేలమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు

## ప్రజల అవసరాల మేరకే పనిచేస్తాం...

**- రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రజలకు ఓ సేవకులుగా ఉంటూ వారి అదృష్టం మేరకు పనిచేస్తామని మంత్రి కార్యాలయం హరీష్ బాబు పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలో ప్రారంభమైన రోడ్డు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఇటీవల 27వ మరియు 28వ వార్డుల్లో మంత్రి స్వయంగా శంకుస్థాపన చేసిన రోడ్డు అభివృద్ధి పనులు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. 27వ మరియు 28వ వార్డు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిస్తూ, బాధ్యత వహిస్తున్న అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. పనుల్లో ఎలాంటి విళంబం లేకుండా, నిర్మాణ నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. మన మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల సమస్యలను గుర్తించి, రోడ్డు వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టిన ఈ పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తవ్వాలన్నదే మా అభిమతం అన్నారు.

## కొత్త చెరువులో ఉచిత మెగా వైద్య సేవలు



**కొత్తచెరువు మేజర్ న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల పరిధిలోని కిల్లారి విశ్వనాథ్ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు ఘనంగా ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా కొత్తచెరువు మండలంలోని స్వర్ణ నర్సింగ్ హెూమ్ నందు డాక్టర్ స్వర్ణలత మరియు డాక్టర్ అజిత్ కుమార్ చౌదరి కలిసి కొత్తచెరువు మండలంలోని గ్రామాల నుంచి వచ్చిన అనేక మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి వారికి ఆరోగ్య సమస్యల గురించి క్లుప్తంగా వివరించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు ఆప్త మిత్రులు బంధువులు పాల్గొని విజయవంతం చేశారు

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను కలిసిన నియోజకవర్గ ప్రజలు..



రామగిరి మేజర్ న్యూస్: నిత్యం ప్రజలతో మమేకమైతు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తూ ఉంటారు మన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ . సోమవారం మండలంలోని ఎమ్మెల్యే సునీతమ్మ స్వగృహంలో నియోజకవర్గపు ప్రజలతో మమేకమై రోజంతా గడిపారు. నియోజకవర్గ ప్రజలు అధికారులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను కలసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.

## పదవీ విరమణ పొందిన సి.ఐ చిన్నగౌస్ దంపతులను సత్కరించిన ఎస్పీ



**అనంతపురంక్రైమ్. మేజర్ న్యూస్** పోలీసుశాఖకు సుమారు మూడున్నర దశాబ్దాల సేవలందించి పదవీ విరమణ పొందిన సి.ఐ చిన్నగౌస్ ను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూా% ఘనంగా సత్కరించారు. మే నెల 31 వ తేదీన ఉరవకొండ రూరల్ సి.ఐ గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ చేశారు. ఈనేపథ్యంలో... సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో సి.ఐ దంపతులకు ఎస్పీ సన్మానం చేశారు. . ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తన రిజిస్ట్రేషన్లు ప్రారంభం: ఏవో

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో నేటి నుండి వేరుశనగ విత్తనం కావలసిన రైతులు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ వేరుశనగ విత్తనం కావలసిన రైతులు భూమి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, రైతు యొక్క మొబైల్ నెంబర్ తీసుకొని రైతు సేవా కేంద్రలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 30 కేజీల బస్తా పూర్తి ధర రూ 2790/- కాగా 40% సబ్సిడీ పోను రైతు వాటాగా రూ 1674/- చెల్లించాలి. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ అనంతరం విత్తన వేరుశనగ పంపిణీ రోజు ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

## చిట్టిల పేరుతో రూ. కోట్లు కుచ్చు టోపీ

**18 లక్షల రూపాయలు కట్టి మోస పోయిన బాధిత మహిళ లక్ష్మీ దేవి.**

**అనంతపురంక్రైమ్. మేజర్ న్యూస్** అనంతపురంలో జిట్టా రామమోహన్ యాదవ్ అనే వ్యక్తి చట్టీల పేరుతో డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని లక్ష్మీదేవి అనే మహిళ ఆరోపించింది. అనంతపురంలోని సాయి నగర్ లో జిట్టా రామ్మోహన్ యాదవ్ అనే వ్యక్తి గత కొంతకాలంగా చిట్టీలు నిర్వహిస్తున్నాడు. అనేక మందితో డబ్బులు వసూలు చేసి వారికి డబ్బులు చెల్లించకుండా దాదాపు కోటి వరకు మోసం చేశాడని లక్ష్మీదేవి వాపోయింది. ఇవాళ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్ కు ఆమె ఫిర్యాదు చేసింది. జిట్టా రామ్మోహన్ యాదవ్ పై కేసు నమోదు చేసి డబ్బులు వసూలు చేయించాలని ఎస్పీని కోరినట్లు చెప్పింది. ఎస్పీ దీనిపై సానుకూలంగా స్పందించి మూడో పట్టణ పోలీస్ .స్టేషన్లో కేసు నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాధితురాలు తెలిపింది. చిట్టీల పేరుతో జిట్టా రామ్మోహన్ యాదవ్ చేస్తున్న మోసాన్ని గమనించాలని, అతని మాటలు నమ్మి ఎవరూ చిట్టీలు వేయకూడదని మహిళ కోరింది.

## అక్కమ్మ దేవతల పరుష మహోత్సవం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్** :మండలంలోని పెక్కాల చెరువు కట్ట దగ్గర వెలసిన ఏడుగురు అక్కమ్మ దేవతల పరుష మహోత్సవం పూజ కార్యక్రమంలో ఘనంగా కొనసాగు తూ వస్తోంది. గత కొంతకాలంగా ఆన వాయితీగా వస్తున్న పరుస మహోత్సవ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, మండల గ్రామ పెద్దలు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు వెలువ గంప పూజా కార్య క్రమం జరుగును. ఈ సందర్భంగా అమ్మవారి మహిమకు నిదర్శనంగా ఒక చినుకు వానైనా కురిసే ఆనవాయితీ ఉంద న్నారు. తర్వాత మధ్యాహ్నం ఒంటి గంటకు దేవాలయం దగ్గర భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించబడును మూడవ తేదీ మంగళవారం ఉద యం 11 గంటలకు వాల్మీకి మహిళల చౌడేశ్వరి దేవికి స ప్పలమ్మ దేవికి గంగమ్మ దేవికి పోతు లప్ప స్వామికి జ్యోతులు పూజా కార్యక్రమం నిర్వహిం చబడునని గ్రామ పెద్దలు తెలిపారు.

## ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



**లేపాక్షి, మేజర్ న్యూస్:** మండలంలోని టిడిపి నాయకుడు శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో గలిబి పల్లి గ్రామంలో యువకులు విద్యా ర్థులు క్రికెట్ టోర్న మెంట్ పోటీలను ఘనంగా నిర్వహిం చారు. ఈ పోటీల్లో 12 జట్లు పాల్గొనగా పది రోజులు పోటీలు జరిగాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో చోళ సముద్రం జట్టు విన్నర్ గాను గలిబి పల్లి జట్టు రన్నర్ గాను ఎంపికైంది విన్నర్ జుట్టుకు15000 నగదుతో పాటు ట్రోపీని అదేవిధంగా రన్నర్ చెట్టుకు 10,000 నగదు తో పాటు రోపీని అంద జేశారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా గలిబి పల్లి వాసి డి.మహేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వివిధ ప్రాంతాల వాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు

# చట్టరీత్యా నేరం

**-బలవంతపు పెళ్లి చేసిన తల్లిదండ్రులను హెచ్చరించిన ఐసీడీఎస్ అధికారులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అభం శుభం తెలియని మైనర్లకు బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే జైల్లో ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని ఐసీడీఎస్ అధికారులు బలవంతపు పెళ్లి చేసిన బాలిక తల్లి దండ్రులను హెచ్చరించారు. రాయదుర్గం పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలికను గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామానికి చెందిన రామాంజినేయులు బలవంతపు పెళ్లి చేసుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మరియు ఐసీడీఎస్ పీడీ నాగమణి ఆదేశాల మేరకు ఆ కుటుంబ సభ్యులకు సీడీపీఓ లీలా పద్మావతి, సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, అంజినమ్మ సోమవారం బాల్య వివాహాలు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాలికకు 18 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు జిల్లా కేంద్రంలోని సంరక్షణ కేంద్రానికి తరలిస్తామని, అక్కడ ప్రభుత్వం అందించే సేవలు, ఉపాధి అవకాశాల గురించి వారు వివరించారు. అయితే పోలీస్ స్టేషన్లో కేసు విచారణ పూర్తి అయిన తరువాత ఆలోచిస్తామని తల్లిదండ్రులు చెప్పినట్లు వారు తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసు వివరాలను అర్బన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐ ను ఎఫ్ఐఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిణి చంద్రకళ, మహిళా పోలీస్ మణి కుమారి, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ జయమ్మ, మండల కో ఆర్డినేటర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా కేఎస్ జవహర్ బాబు సోమవారం విజయవాడలోని ఎన్టీఆర్ భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్య క్రమానికి అనంతపురం జిల్లా నుండి ఏపీ ఎమ్మార్పీఎస్ అనంతపురము జిల్లా నుండి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.చిన్న పెద్దన్న,రాయలసీమ జిల్లాల అధ్యక్షులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మాదిగలు తరలి వెళ్లారు. అనంతరం జవహర్ బాబుకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా మాదిగ కులానికి చెందిన ఎంతో అనుభవం కలిగిన కేఎస్ జవహర్ బాబును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియమించడం ఎంత హర్షనీయమని, ఆయనకు మాదిగలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాదిగలకు అందాల్సిన సంక్షేమ పథకాలను నుంచి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గార్లదిన్నె కదిరప్ప ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలూరు రామకృష్ణ. జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు రాజు, రాయదుర్గం ప్రకాష్, మహిళా నాయకురాలు రాములమ్మ, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు సీపీఐ నాయకుల వినతి పత్రం



**గుమ్మగట్ట మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలంలో ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారు వారంతా ప్రభుత్వ ఇంటి స్థలాల కోసం ఎదురు చూస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లు. మంజూరు చేయాలని సీపీఐ నాయకులు తహసీల్దార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఐ నాగార్జున, తిప్పేస్వామి, మాట్లాడుతూ విషయంపై ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా పల్లెల్లో రెండు సెంట్లు పట్టణాలు మూడు సెంట్లు ఇస్తామని ప్రకటించారు ప్రకటించి కూడా దాదాపు నాలుగు నెలలు కావస్తోంది కానీ ఇప్పటివరకు ఇంకా ఇవ్వలేదు ఇంతకుముందు కూడా వెంకట పల్లి ,రంగ చెడు, కలుగోడు, తదితరు గ్రామాలలో నుండి లబ్దిదారులు వచ్చి అర్జీలు ఇచ్చి వెళ్లడం కూడా జరిగింది ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు సెంట్లు స్థలాలను ఇవ్వాలని కోరుచున్నాము కావున తమరు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో. తాలూకా సెక్రెటరీ నాగార్జున గుమ్మగట్ట మండల కార్యదర్శితిప్పేస్వామి, తేజ, ఓబన్న, తిప్పేస్వామి ,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ, జేఈఈ అడ్వాన్సడ్ ఫలితాల్లో తేజ జూనియర్ కాలేజీ ప్రభంజనం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** తాజాగా విడుదల అయిన ఐఐటీ, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తేజా జూనియర్ కాలెజ్ విద్యార్థులు సత్తా చట్టారు.అల్ ఇండియా 81 వ ర్యాంక్ సాధించిన ఆకులేటి చందన ను సంస్థ డైరెక్టర్ తెజేశ్వర రెడ్డి, ఛైర్పర్సన్ ఉమాదేవి,అకాడమిక్ డైరెక్టర్లు అనిల్ కుమార్,సాయి చైతన్య, నేత్ర వాణి లు అభినంది ంచారు.డైరెక్టర్ తేజేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. ఇంతటి ఘన విజయాలకు తేజ అధ్యాపక బృందం,డైలీ,వీక్లీ,గ్రాండ్ టెస్ట్ పరీక్ష విధానం,విద్యా విధానంలో వస్తున్న నూతన ఒరవడులకు అనుగుణంగా జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా పాఠాలు బోధించడం కారణం అన్నారు. 10 వ తరగతిలో 560 మార్కులు సాధించిన విద్యార్థులకు మా కాలేజీ లో ఉచిత కోచింగ్ కూడా ఇస్తున్నామని ఛైర్పర్సన్ ఉమా దేవి తెలియ చేశారు.

## వేరుశనగ పంపిణీ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**లేపాక్షి, మేజర్ న్యూస్:** మండలంలో విత్తన వేరుశనగ పంపిణీ కొరకు మంగళవారం నుండి రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవా లని రైతులకు వ్యవసాయ అధికారిని డి. శ్రీలత తెలియజేశారు. ఈ ఖరీఫ్ సీజన్ కి సంబంధించి లేపాక్షి మండలానికి కే-6 రకం 1162 క్వింటాళ్లు, టి సి జి ఎస్ రకం 30 క్వింటాళ్ల కేటాయించి నట్లు కేటాయించడం జరిగిందని, ఇప్పటి వరకు 701 క్వింటాళ్లు అన్ని రైతు సేవ కేంద్రా లలో అందుబాటులో ఉన్నట్లు తెలియజే శారు. కే -6 ,టి సి జి ఎస్ రకాలు ఒక బస్తా 30 కేజీల పూర్తి ధర 2790 రూపాయలు, ఇందులో 40 శాతం సబ్సిడీ పోగా రైతులు 1694 రూపాయలు చెల్లించాలని తెలియ జేశారు. అలాగే 0.50 సెంట్లు ఉన్న యెడల ఒక బస్తా, ఎకరా వరకు ఉంటే రెండు బస్తాలు, ఎకరా నుంచి ఆపైన భూమి కలిగిన రైతులకు గరిష్టంగా మూడు బ్యాగుల చొప్పున అందజేస్తు న్నట్లు తెలియజేశారు.

## కొర్తికోట గ్రామ పంచాయతీలో జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొర్తికోట గ్రామ పంచాయతీలో జనసేన కిట్లను ఆ పార్టీ మండల నాయకులు ఆకూరి జయచంద్ర ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వ కార్డులతో పార్టీ కార్యకర్తలకు బీమా తో పాటు కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఆంజినేయులు, మల్లికార్జున, భూషణ, సద్దాం, జయ, చలపతి, సాంబ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యానికి నిలువుటద్దం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

- పద్ధతిని మార్చుకోని సిబ్బంది
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- గతంలో డిశ్చార్జ్ అయిన రోగిని మృతి చెందినట్లు నివేదిక
- ప్రస్తుతం మృతి చెందిన మృతుడు డిశ్చార్జ్ అయ్యాడని నివేదిక
- దౌర్భాగ్యమైన పరిస్థితిపై సర్వత్రా విమర్శలు

**అనంతపురం బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం నీడలా వెంటాడుతుంది. ఇందుకు నిదర్శనం ఈ వ్యవహారమే ప్రధాన కారణం. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గతంలో ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగం నుంచి డిశ్చార్జ్ అయి వెళ్లిపోయిన ఓ రోగిని మృతి చెందినట్లుగా నివేదికలు అందించిన వైనం మర్చిపోకముందే మరోసారి తమ వరుస తప్పిదాలను చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. రాయదుర్గం మండలానికి చెందిన గంగమ్మ అనే మహిళ సోమవారం తెల్లవారుజామున 12 గంటల 40 నిమిషాలకు మృతి చెందింది. అయితే ఈ అంశానికి సంబంధించి సదరు ఎఎంసి లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎంతో నిర్లక్ష్యంగా అవుట్ పోస్ట్ కు అందించాల్సిన నివేదికలో కేవలం ఆమె అత్యవసర వైద్య విభాగం నుంచి డిశ్చార్జ్ అయినట్లుగా నివేదికను అందించారు. దీంతో మృతదేహాన్ని మాత్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతురాలికి సంబంధించిన సంబంధికులు పోస్టుమార్టం ను త్వరితగతిన పూర్తి చేయించుకొని తమ గ్రామంలో అంత్యక్రియల కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. సోమవారం ఉదయం 12:00 అవుతున్న సంబంధిత పోలీసులు రాకపోవడంతో వారికి సమాచారాన్ని అందించారు. మృతికి సంబంధించి ఎలాంటి నివేదిక తమకు అందలేదని సదరు పోలీసులు సమాధానం అందించారు. దీంతో తీరా ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఇలా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే వారి పరిస్థితి దయనీయంగా మారుతోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




**గతంలోనూ ఇదే తంతు:** నగర శివారులోని రూరల్ మండలం పరిధికి చెందిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సదురు వ్యక్తి తన ఆరోగ్యం మెరుగుపడడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి వెళ్లిపోయాడు కానీ అతను మృతి చెందినట్లుగా పోలీసులకు సమాచారాన్ని అందించి సిబ్బంది చేతులు దులుపుకున్నారు. ఈ వ్యవహారంపై నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలు ప్రచురించిన నేపథ్యంలో ఆ భాగోతం పెద్ద ఎత్తున కొనసాగింది. మళ్లీ అదే తరహాలో సోమవారం జరిగిన ఘటన తో సంబంధిత అధికారులు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూద్దాం.

**ఎందుకింత నిర్లక్ష్యం:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే వారంతా పేదలు అమాయకులే ఉంటారు. వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులోను సిబ్బంది వరుస తప్పిదాలతో వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉన్న కనీసం అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడిన అధికార యంత్రాంగం ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా తగిన చొరవ చూపాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# చేతులెత్తేసిన కూటమి సర్కార్

-4న వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేద్దాం.
- అధికారం కోసం చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజలకు చెబుదాం
-సంవత్సరం గడిచిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం.
- వైసీపీ సింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్



**గార్లదిన్నె మేజర్‌న్యూస్:** కూటం ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైనా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, ప్రజలను చంద్రబాబు అన్ని రకాలుగా మోసం చేశారని మాజీ మంత్రి వైసీపీ సమన్వయకర్త సాకే శైలజనాథ్ పేర్కొన్నారు. గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామ సమీపంలో ఉన్న టి. కన్వెన్షన్ హాల్లో వైఎస్ఆర్సిపి శ్రేణులతో సమావేశం నిర్వహించి " వెన్నుపోటు దినం" పోస్టర్లను డా. సాకే శైలజనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు మోసాన్ని ప్రజలకు వివరించేందుకు అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు జూన్ 4 వ తేదీ నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో "వెన్నుపోటు దినాన్ని" ప్రజల భాగ్యస్వామ్యం చేసుకొని నిరసన ర్యాలీ చేపట్టేందుకు భారీగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన ప్రతి హామీని కులమత, పార్టీలకతీతంగా అందించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అపద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఏ ఒక్క హామీని నెరవేర్చలేద న్నారు. ఈ వెన్నుపోటు అంటే చంద్రబాబు గుర్తొస్తారని ఎద్దేవా చేశారు.

**మాయ మాటలతో అధికారంలోకి:** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమం, అభివృద్ధి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిందన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కోట్లాదిమంది ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈనెల 4వ తేదీ "వెన్నుపోటు దినంగా" చేపట్టబోయే కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనంతపురం రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు వై నారాయణరెడ్డి, బండ్లపల్లి ప్రతాపరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎంపీపీ వెంకట్ నారాయణ, అట్టే శ్రీనివాసులు , బండి ఆంజనేయులు, తిమ్మంపేట ఓబిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వనమాల నాగరాజ్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, హిందూపురం టౌన్

# శాస్త్రీయ సమాజ నిర్మాణమే లక్ష్యం

**– విశ్రాంత అధ్యాపకులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్‌న్యూస్:** శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణమే జనవిజ్ఞాన వేదిక సభ్యుల లక్ష్యం కావాలని జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షులు, విశ్రాంత అధ్యాపకులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి తెలియచేశారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆయన చేత ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జెవివి యొక్క అభివృద్ధి ఎక్కువమంది సభ్యులు భాగస్వాములు కావడంలోనే ఉంటుందని అన్నారు. శాస్త్రీయ ఆలోచనలతో కూడిన సభ్యులను చేర్చుకోవడం పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు. సమాజంలోని అశాస్త్రీయ భావాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదిక అనేక సంవత్సరాలుగా కృషి చేస్తుందని,అందుకు అనేకమంది సభ్యులుగా చేరి తమ వంతు సహాయ సహకారాలు అందించి జెవివి అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్,కోశాధికారి మహమ్మద్ జిలానీ,నాయకులు రామిరెడ్డి, తిరుపాల్, ప్రసాద్ రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇన్చార్జి అధికారి పాలన ఇంకెన్ని రోజులు

- రెగ్యులర్ తహసీల్దార్ ను నియమిస్తారా?
- లేక ఇన్చార్జిలతోనే పాలన కొనసాగిస్తారా?

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండల తహసీల్దార్ కార్యాలయంలో రెగ్యులర్ తహసీల్దార్ లేక పోవడంతో ప్రస్తుతం రైతులు 1బి అడంగల్, మ్యుటేషన్, క్యాస్ట్ ఇన్కమ్ ఇతరత్రా సర్టిఫికెట్ల కోసం ప్రజలు రోజుల తరబడి కార్యాలయం వద్ద ఎదురుచూ డాల్సిన దుస్థితి నెలకొంది. మండల తాసిల్దార్ ను నియమిస్తారా లేక ఇన్చార్జి అధికారితోని కొనసాగించేస్తారా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్నటువంటి ఇన్చార్జ్ తాసిల్దార్ పై అవినీతి ఆరోపణలు రావడంతో ఆయనను పదవి బాధ్యతలు నుండి తొలగించారు. అప్పటినుండి చిలమత్తూరు మండల కేంద్రంలో రెగ్యులర్ తాసిల్దార్ లేకపోవడం తో గత ఐదు నెలలుగా ఇక్కడ ఇన్చార్జి పాలన కొనసాగుతూ ఉంది. ఇది ఆసరాగా భావిం చిన కొంతమంది వీఆర్వోలు సకాలంలో రైతులకు సర్టిఫికెట్లు జారీ విషయంలోనూ.. అదేవిధంగా వన్ బి, అడంగల్, ముటేషన్ల కోసం రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. భూములు తమ పేరిట 1బి అడంగల్ ఎక్కించు కోవడానికి అయితే రైతుల బాధలు అంతా ఇంత కాదు ఇదే ఆసరాగా భావించిన వీఆర్వోలు ప్రజలను ఆఫీసుల చుట్టూ ప్రదక్షణ చేయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చిలమత్తూరు. మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ ను నియమించాలని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



రాష్ట్ర హస్తకళల అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి హరిప్రసాద్ ని విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జనసేన పార్టీ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, రమేష్, శ్రీనివాసులు, మనోజ్, వంశీకృష్ణ
అనంతపురం విద్య మేజర్ న్యూస్